
శత్రు సంహారం
విజయార్కె

# శత్రుసంహారం

(Serialised in AndhraBhoomi Daily)

by

VIJAYARKE

Website : www.manrobo.com

Price : Rs 60/-

First Edition : August 1994
Second Edition : March 2018

Cover Page Concept
MANROBO CREATIONS

Cover Page
Srikanth

Copies available at
kinige.com
manrobocrations@gmail.com
www.manrobo.com

# శత్రుసంహారం




ఎక్కడ  ప్రజలు  అమయకత్వం  ఊపిరి  పోసుకుంటుందో  అక్కడ  అవకాశ వాదం విష  సర్పం  ఈ వ్యవస్థను  విషపూరితం చేయడానికి  సిద్ధమవుతున్నది.

ఇరవై  సంవత్సరాల  క్రితం  ఓ  చిన్న  సంఘటన  ఈ  దేశ  ప్రశాంతతను  భస్మీ పట లం  చే య డానికి ఆయాత మవుతున్నది.

రా త్రి లాకప్ రేప్ లు లాకప్ డెత్ లు లేనట్టు న్నా యి. అందుకే పోలీసుస్టేషన్ ప్రశాంతంగా ఉంది.ఇంకా బోణి ఎప్పుడవుతుందో అన్నట్టు గా విసుగ్గా పోలీస్ స్టేషన్ ముందు టీ కొట్టు వాడు నిలుచున్నాడు.పోలీస్ స్టేషన్ కేసులే వాడికి ఎక్కువ.

ఇరవై సంవత్సరాల తర్వాత మొదటిసారి గా పోలీస్ స్టేషన్ లోపలికి అడుగు పెట్టాడు రిటైర్డ్ మేజర్ భీష్మాచార్య. కూడా ఓ అమ్మాయి ఉంది. వయసు ఇరవై ఉంటుంది.

సెంట్రీ భీష్మాచార్య ను; ఆ అమ్మాయిని పరీక్ష గా చూ శాడు. మామూలు గా అయితే కాస్త నిర్లక్ష్యంగా వుండే సెంట్రీ భీష్మాచార్య ను చూడ గానే. కాస్త అటెన్షన్ లోకి వచ్చాడు.

"ఇన్స్పెక్టర్ గారొచ్చారా ?" భీష్మాచార్య అడిగాడు. "వస్తారు లోపల కూర్చోండి" మర్యాదగానే చెప్పాడు సెంట్రీస్టేషన్ రైటర్ ఆసక్తిగా వీళ్లిద్దర్నీ గమనిస్తూ న్నాడు.

"అంకుల్ నాకు భయంగా ఉంది" ఆ అమ్మాయి అంది.

"భయమెందుకమ్మ.......మనకంతా న్యాయమే జరుగుతుంది. నీకు అన్యాయం జరక్కూడదనే కదమ్మా ఇక్కడికి తీసుకొచ్చింది" అనునయంగా అన్నాడు భీష్మాచార్య.

పదకొండు. దాటింది. భీష్మాచార్య రైటర్ దగ్గరకు వెళ్ళాడు. "ఇన్స్పెక్టర్ గారెప్పు వస్తారండి ?" మాములుగా అయితే రెకలెస్ గా చెప్పే వాడే. అది అలవాటు కూడా. పోలీస్ స్టేషన్ కు వచ్చేదంతా నేరస్తులనే ఫీలింగు చాలా మందికి వుంటుంది. కానీ భీష్మాచార్య హుందాగా వున్నాడు. నోట్లో పైపు; మెలితిరిగిన మీసాలు, ఎక్సర్ సైజు బాడీ, అరవై సంవత్సరాల వయసులో కూడా ఇంకా నలభై దాటని వ్యక్తి లా వున్నాడు.

"మరో పావుగంట లో రావొచ్చు" చెప్పాడు. స్టేషన్ ముందు మోటారు సైకిల్ ఆగిన చప్పుడు, సెంట్రీ బూట్ల శబ్దం చేస్తూ సెల్యూట్ చప్పుడు వినిపించాయి.

సర్కిల్ ఇన్ స్పెక్టర్ శర్మ విసుగ్గా లోపలికి వస్తూనే, "ఏయ్ ఓ మంచి స్ట్రాంగ్ టీ పట్రా " అంటూ. కానిస్టేబుల్ కు పురమాయించాడు.

"ఎక్స్ క్యూజ్ మీ...నా పేరు భీష్మాచార్య, రిటైర్డ్ మేజర్ ని."

అయితే ఏమిటన్నట్టు నిర్లక్షంగా చూసాడు. ఈ అమ్మాయి పేరు కమల. ఈ అమ్మాయిని ఓ వ్యక్తి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసాడు. ఇప్పుడీ అమ్మాయి గర్భవతి."

"అయితే ఏమిటి? నన్ను పెళ్లి చేసుకో మంటావా?" విసుగ్గా అన్నాడు. ఇన్ స్పెక్టర్.

అ ప్రయత్నంగా భీష్మాచార్య పిడికిలి బిగుసుకుంది. ఆవేశానికి సమయం కాదని బలవంతంగా

నిగ్రహించుకున్నాడు.

ఈ అమ్మాయి మోసం చేసిన వ్యక్తి మీద కంప్లయింట్ ఇవ్వడానికి వచ్చింది. ఆమెకు మీరు న్యాయం చేస్తారని-"

"ఇంతకీ నువ్వెవరు! దానికేమవుతారు?"

"ఇన్ స్పెక్టర్ హోల్డ్ యువర్ టంగ్ ..

ఒక బాధ్యతగల పోలీస్ అధికారిగా మీరు

అసభ్యంగా ప్రవరిస్తున్నారు"

"ష్ ...గట్టిగా అరవకు... వళ్ళు మండిందంటే బొక్కలో తోసి కుళ్లపొడిచేస్తా....

అయినా ఒళ్ళు కొవ్వెక్కి తిరగడమెందుకు?

అన్యాయం జరిగింది, కడుపొచ్చిందని గొంతు చించుకొని అరవడమెందుకు? ఇంతకీ నీకూ, అమెగారికి ఏమిటో సంబంధం"

వ్యంగంగా అన్నాడు శర్మ.

శత్రుదేశం దాడి చేసి మన దేశాన్ని ఆక్రమించుకుకోవడానికి ప్రయత్నిస్తే ప్రాణాలకు తెగించి ముందుకు దూసుకెళుతారు భారతీయ సైనికులు ...అలా ప్రాణాలకు తెగించి పోరాడే ప్రతీ సైనికుడికి పౌరుడికి ఏం సంబంధం? బాధ్యత, మానవత్వం యివే----

ఈ అమ్మాయికి బామ్మ తప్ప నా అనే వాళ్ళులేరు. అందుకే ఓ తండ్రిగా ఆమెకు సాయంగా నిలబడాలని వచ్చాను" చాలా ఉద్రేకంగా

మాట్లాడాడు భీష్మాచార్య.

"ఇంతకీ ఈవిడగారిని అనుభవించిన ఆ ప్రబుద్ధుడి పేరేమిటో? కానిస్టేబుల్

తెచ్చిన టీ ని చప్పరిస్తూ అడిగాడు ఇన్ స్పెక్టర్ శర్మ.

"దయాకర్... స్వామీజీ సెక్రటరీ," చేతిలోని టీ కప్పు కిందపడి పగిలి పోయింది

"స్వామీజీగారి సెక్రటరీ దయాకరా ?

గొణుకుంటున్నట్టు అన్నాడు.

" అవును...."

"ఈ కేసును నేను టేకప్ చేయడంలేదు"

'ఇన్ స్పెక్టర్ ఈ అమ్మాయిని స్వామీజీ సెక్రెటరీ దయాకర్ మోసం చేసాడు

అనడానికి సాక్ష్యాధారలున్నాయి.ఈ అమ్మాయికి దయాకర్ రాసిన ఉత్తరాల జిరాక్స్ కాపీలు ఇదిగో" చేతిలో ఉన్న జిరాక్స్ కాపీలను టేబుల్ మీద పెట్టాడు.  ఒక బాధితురాలు మీకు కంప్లైయింట్ ఇవ్వడానికి వస్తే నిరాకరిస్తే నేను "మీ పై అధికారి దక్కరకు వెళ్లి ఈ అమ్మాయికి న్యాయం చేకూర్చమని అడుగుతాను" విసురుగా లేచాడు భీష్మాచార్య.

ఒక్క క్షణం ఆలోచిస్తూ ఉండిపోయాడు శర్మ.

"మీరు కంప్లైయింట్ ఇవ్వండి"అన్నాడు.

భీష్మాచార్య తెల్ల కాగితం తీసుకున్నాడు. మరో పావు గంటలో కంప్లైయింట్ ఇచ్చి"ఇన్ స్పెక్టర్ గారూ! ఈ అమ్మాయికి మీరు న్యాయం చేస్తారని భావిస్తున్నాను" అంటూ బయటకు నడిచాడు. భీష్మాచార్య అటు బయటకు వెళ్ళాడో, లేడో  ఇన్ స్పెక్టర్ శర్మ ఎవరికో ఫోన్ చేశాడు. అటు వైపు నుండి ఎవరో ఏదో చెప్పారు. మరు క్షణమే అలాగే...అలాగే అంటూ ఫోన్ పెట్టేసి బయటకు నడిచాడు.

కాలనీలో వుండే వాళ్లంతా భీష్మాచార్య ఇంట్లో సమావేశమయ్యారు. కమల ఓ ప్రక్కన తల దించుకుని నిలబడి ఉంది."భీష్మాచార్య గారు,స్వామిజీ సెక్రెటరీ కమలను పెళ్లి చెడుకుంటారా? స్వామీజీకి ఉన్న పలుకుబడి మీకు తెలుసు. మంత్రులంతా అతని కనుసైగల్లో కదిలేవారే, రాజకీయ నాయకులకు అతను చెప్పిందే వేదం. పోలీస్ ఆఫీసర్లు సైతం స్వామీజీ ఆదేశాలను పాటిస్తారు---అలాంటిది----అతడ్ని అగమన్నాడు భీష్మాచార్య." ఏ అన్యాయాన్ని ఎదిరిచాలన్న పోరాటం తప్పదు. ఆ పోరాటం చట్టం ద్వారా ప్రారంభించాం.ఈ రోజు కమల మోసపోయింది. రేపు మరొకరు మోసపోతారు. అందుకే అలాంటి పరిస్థితి రాకుండా చట్ట ప్రకారం మనం ఫిర్యాదు చేశాం పోలీసులు మన విషయాన్ని విస్మరిస్తే పత్రికల ద్వారా పోరాటం కొనసాగిద్దాం.

ఏ పోరాటానికయినా ఎక్కడి మొదలు ఉంటుంది. అది యిదేననుకోండి" సరిగ్గా అప్పుడే ఇంటి ముందు ఓ కారాగింది. అందులో నుండి ఇద్దరు వ్యక్తులు దిగారు.

"భీష్మాచార్యగారిల్లు ఇదేనా?" ఓ వ్యక్తి అడిగాడు.

"నేనే- మీరెవరు?" భీష్మాచార్య  అడిగాడు.

"స్వామీజీ పంపించారు మిమ్మల్ని సగౌరవంగా తీసుకు రమ్మన్నారు.

ఒక్క క్షణం నిశ్శబ్దం ఆవహించిన ప్రాంతాన్ని "పదండి" భీష్మాచార్య కదిలాడు.

***

కారు స్వామీజీ ఆశ్రమం ముందాగింది. దాదాపు వందెకరాల స్థలంలో ఉందా ఆశ్రమం. ఎక్కడ చూసినా కాషాయ వస్త్రాల్లో స్వామీజీ అనుచరులే కనిపిస్తున్నారు. అటు ఇటు హడావుడిగా తిరుగుతున్నారు. ఓ వైపు భక్తులు స్వామీజీని దర్శించుకోవడానికి 'క్యూ' కట్టారు.

"ఇటువేపునుండి కాదు. అటువేపునుండి పదండి. స్వామీజీ మీకు ప్రత్యేక దర్శన మిస్తారు" చెప్పాడు పక్కనే నడుస్తున్న వ్యక్తి.

"నేను స్వామీజీని దర్శించుకోబవడానికి రాలేదు." ఆ ఇద్దరూ దెబ్బతిన్నట్టుగా చూసారు. వెనకవైపునుండి వేరే ఎంట్రన్స్ వుంది.. అక్కడ స్వామీజీ అనుచరులు వీళ్లిద్దర్నీ ఏదో అడిగారు. వాళ్ళు జేబుల్లో నుండి ఐడి కార్డ్స్ చూపించారు. అక్కడే ఆ ఇద్దర్నీ నిలబెట్టి స్వామీజీ అనుచరులు భీష్మాచార్యను లోపలి తీసుకెళ్ళారు.

పెద్ద గుహలా వుంది. గుహను ఆధునీకరించి సినిమా సెటింగ్ లా చేస్తే ఎలా ఉంటుందో అలా వుంది.

ప్రతీ గదిలోనూ స్వామీజీ అనుచరులే వున్నారు.

"స్వామీజీ ఆ గదిలో వున్నారు లోపలి వెళ్ళండి" అంటూ ఏదో అనుమానం వచ్చి భీష్మాచార్యను మెటల్ డిటెక్టర్ ముందుకు తీసుకెళ్ళారు.

భీష్మాచార్య ఆశ్చర్యపోయాడు. ఒక స్వామీజీని కలుసుకోవడానికి ఇంత తతంగమా?

"మీరు లోపలికి వెళ్ళొచ్చు."' భీష్మాచార్య పరీక్షించాక చెప్పారు అనుచరులు.

లోపలికి అడుగు పెట్టాడు వెనకే తలుపు మూసుకుంది.

"స్వాగతం...దేశ రక్షణకోసం నిర్విరామంగా దేశ సరిహద్దుల్లో వుంది, పోరాడి ఎన్నో విశిష్ట పురస్కారాలందుకున్న రిటైర్డ్ మేజర్ భీష్మాచార్య గారికి స్వాగతం"

ఎదురుగా సంవత్సరాల వెనక్కి వెళ్ళాడొక్కక్షణం భీష్మాచార్య.

ఎంత మార్పు?

"ఏమిటి ఆలోచిస్తున్నారు. ఓ అమ్మాయికి నా ఆశ్రమంలోని మనిషి ద్వారా అన్యాయం జరిగింది. మీరు చట్టాన్ని ఆశ్రయించారు. మీకు తెలియదా భీష్మాచార్య...ఇక్కడ చట్టం ...ధర్మం...న్యాయం- అన్నీ ఊపిరి పోసుకుంటాయని.

నాతో ఒక్కమాట చెబితే మీకు న్యాయం చేసేవాడిని...మీకు న్యాయం చేస్తాను. నా సెక్రటరీ దయాకర్ ని ఆ అమ్మాయికిచ్చి పెళ్లి చేస్తాను ఈ రోజు రాత్రి పదిన్నరకు మంచి ముహూర్తం. అమ్మాయిని పెళ్ళికి సిద్ధం చేయండి. ఇక మీరు వెళ్లొచ్చు. నా అనుచరులు మిమ్మల్ని క్షేమంగా ఇంటికి చేరుస్తారు."

అంతకుమించి స్వామీజీ మాట్లాడలేదు.

భీష్మాచార్య వెనుదిరిగాడు. అనుచరులు ఈసారి సింహద్వారం గుండా గుండా బయటకు వచ్చారు .

* * *

ఈ స్వామిజీని అంతంచేసే 'కల్కి' ఎవరు?

బామ్మ నిద్రలోనే ఏడుస్తుంది. పిచ్చి బామ్మ...తనకోసం అనుక్షణం తపించిపోతోంది.

అదే సమయంలో నలుగురు దుండగులు ఆ ఇంటిలోకి అడుగుపెట్టారు.

నిప్పులాంటి నిజం ఆ ట్రంకు పెట్టెలో వుంది. ప్రపంచంలో కోట్లాది భక్తులచేత అపర దైవంగా ఆరాధించబడే స్వామీజీ వికృత రూపం ఆ పాత ట్రంకు పెట్టెలో వుంది.

పెట్టె మూత తీస్తుంటే కమల చేతులు వణికాయి భర్త చివరి చూపు గుర్తుకొచ్చింది.

ఒక మనిషి మంచివాడుగా మారడానికి, లేదా తప్పుడు మార్గం పట్టడానికి ఓ చిన్న సంఘటన చాలు. ఓ క్షణం చాలు!

పదేళ్ళపాటు స్వామీజీతో కలిసి ప్రపంచాన్ని మభ్యపెట్టి అరాచకాలను సాగించిన దయాకర్ చివరి క్షణంలో మారిపోయాడు. ఇలాంటి వాటికి లాజిక్కులుండవు.

భర్త చివరి కోరిక నెరవేర్చాలి. అదే ఆమె ఆశయం.

అయితే ఆ ఫైల్ ఎవరికందించాలో అర్థంకాలేదు.

అసలా ఫైల్ లో ఏముందో చూడాలనే కుతూహలం ఎక్కువ అయింది.

కిర్రుమనే శబ్దంతో ట్రంకుపెట్టె తెరిచింది.

ఆ శబ్దంలో వెనుకనుండి లోపలికొస్తున్న దుండగులు అడుగుల శబ్దం కలిసిపోయింది.

బయట కాపలాగా జీపు దగ్గర ఓ వ్యక్తి నిలబడి వున్నాడు. వాళ్ళ నలుగురి చేతుల్లో చాకులు మెరుస్తున్నాయి. వాళ్ళు మామూలుగా ఇల్లు దోచుకుపోవడానికి వచ్చిన దొంగలు కాదు. స్వామీజీ పంపగా వచ్చిన అనుచరులు. వెళ్ళేది ఓ మామూలు యింటికి. అందులో వుండేది ఓ బామ్మ, అమ్మాయి. అదే వీళ్ళ ధైర్యం.

***

గుమ్మం వైపు చూశాడు భీష్మాచార్య.

ప్రవల్లిక గుమ్మం దగ్గర నిలబడి వుంది. ఎప్పుడొచ్చిందో కూడా గుర్తించలేదు.

"మీరూ...."

"నాకు  బెయిల్ ఇచ్చింది ఈవిడే " చెప్పింది  కమల

"మీరు....మీరెవరో తెలుసుకోవచ్చా?"

"మీ శ్రేయోభిలాషిని..."

"ఈ అమ్మాయి గూర్చి మీకెలా తెలుసు?"

"తెలుసు ....యీ అమ్మాయి పేరు కమల....ఈమెని స్వామిజీ సెక్రటరీ దయాకర్ మోసం చేశాడు.

స్వామీజీ ఈమెకు పెళ్ళి చేస్తానని చెప్పి, ఈమె భర్తను చంపి 'ఉరి' నాటకమాడి కమలను దోషిగా, ప్రజల దృష్టిలో నేరస్థురాలిగా  నిలబెట్టాడు."

"ఇదంతా మీకెలా తెలుసు?"

"న్యాయం కోసం పోరాడుతున్న దాన్ని. ఆ స్వామీజీ పతనాన్ని కోరుకుంటున్న దాన్ని. ఆ మాత్రం తెల్సుకోలేకపోతే ఎలా?"

"మీరెందుకు ఆ స్వామీజీ పతనాన్ని కోరుకుంటున్నారు?"

"అతను....అతను నా కన్నతండ్రి కనుక" అక్కడ నిశ్శబ్ద శబ్దాన్ని లోనికి రానీయకుండా కాపలా కాస్తుంది.

"కన్నతండ్రి పతనాన్ని కోరుకునే వ్యక్తిని మొదటిసారిగా చూస్తున్నాను." నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ అన్నాడు భీష్మాచార్య.

"ప్రహ్లాదుడు తండ్రి మరణానికి కారకుడెలా అయ్యాడంటే పురాణాలు తిరగేయాలి. ఈ ప్రవల్లిక కన్నతండ్రి పతనాన్ని ఎందుకు కోరుకుంటుందంటే గతాన్ని వెలికితీయాలి. అవసరం వచ్చినప్పుడు నేనే ఆ గతాన్ని మీకు చెబుతాను" స్థిరంగా అంది ప్రవల్లిక.

భీష్మాచార్య ఒక్క క్షణం మౌనంగా వుండిపోయాడు.

"ముందు ఈ అమ్మాయి సంగతి చూడండి" అంటూ కమలవైపు కదిలింది.

వర్షించే మేఘంలా వుందామె మొహం.

"చూడు కమలా! నువ్వు పారిపోయి ఈ లోకం నిన్ను ఆడిపోసుకోవడానికి అవకాశం ఎందుకు కల్పిస్తావు?" అనునయంగా అంది ప్రవల్లిక.

అప్పుడు....అప్పుడు కదిలిపోయింది ప్రవల్లిక. దశాబ్దాల విషాదాన్ని పటాపంచలు చేస్తున్నట్లు కన్నీళ్ల ఆనకట్ట తెగింది.

"ఎందుకు....ఎందుకు బ్రతకాలో నాకర్థం కావడం లేదు. పుట్టబోయే బిడ్డను చంపుకోవాలంటే మాతృప్రేమ అడ్డొస్తుంది. పోనీ ఆ బిడ్డను ఈ భూమి మీద పడేయాలంటే రేపు అమ్మా ...నాన్న ఎక్కడమ్మా?మా నాన్న . ఎవరమ్మా నా తండ్రి ఎక్కడమ్మా?అని అడిగితే ఏం సమాధానం చెప్పాలి? ఏ ఆడదానికి విధించని శిక్ష ఆ దేవుడు నాకు విధించాడు" కుప్పలా కూలిపోయింది కమల.

"ఇది ఆ దేవుడు గీసిన గీత కాదు కమలా! ఆ స్వామీజీ నీ నుదుట రాతను మార్చాడు" కోపంగా అంది ప్రవల్లిక.

అప్పుడు కదిలింది ఆవేశంగా బామ్మ.

"ఇప్పుడు ....ఇప్పుడేడ్చి ఏం ప్రయోజనమే.... ఇంకా ఎందుకే నీ మెడలో ఆ తాళి. చూడమ్మా ప్రవల్లికా అది

కాళ్ళపారాణి ఆరకముందే వైధవ్యాన్ని శాపంగా పొందిన దౌర్భాగ్యురాలు..." అంటూ కమల దగ్గరికి వెళ్ళి ఆమె మంగళసూత్రాన్ని చేతిలో పట్టుకుని లాగబోయింది.

"బామ్మ..." వద్దన్నట్లుగా కన్నీళ్ళతో తలను అడ్డంగా తిప్పింది కమల.

"ఖర్మ ....అంతా నా ఖర్మ..." బామ్మ ఏడుస్తూ కూలబడింది.

ఆ మంగళసూత్రాన్ని బామ్మ తెంపి పడేస్తే కథ మరో విధంగా మారి ఉండేది.

ఎందుకంటే మంగళసూత్రంలో మైక్రోఫోన్ వున్న సంగతి ఒక్క స్వామీజీకి మాత్రమే తెలుసు.

* * *

"ఏంటి...ఏమిటిదంతా స్వామీజీ" ఇన్ స్పెక్టర్ శర్మ అయోమయంగా అడిగాడు.

"అదే ఈ స్వామీజీ గొప్పతనం. కమల మంగళసూత్రంలో ఎవరికి తెలియకుండా మైక్రోఫోన్ అమార్చాను.

"అంత అవసరం ఏమొచ్చింది."

"యుద్ధంలో సైనికుడికి ముందుచూపు మాత్రమే వుంటే సరిపోదు అన్నివైపులా ఆలోచించాలి. ఆ రోజు దయాకర్ తో కమల పెళ్ళి నిశ్చయించాక రహస్యంగా ఈ మైక్రోఫోన్ అమర్చాను అసలా రోజు ఏం జరిగిందంటే....

* * *

**శోభనం గది  అందంగా అలంకరించారు. పెళ్ళికూతురు కమల గదిలోకి అడుగుపెట్టింది. ఓవైపు సిగ్గు, మరోవైపు భయం-**

**దయాకర్ తనని అసహ్యించుకుంటున్నాడేమో-- ఆలోచనలో అడుగుపెట్టిన కమల లోపల దయాకర్ అసహనంగా  అటూ యిటూ తిరుగుతుండడం చూసింది.**

**కమల అడుగుల శబ్దం విని వెనక్కి తిరిగి చూసాడు దయాకర్.**

**మెల్లగా మంచం దగ్గరికి వచ్చింది కమల. "నన్ను...నన్ను క్షమించండి...కడుపులో పెరుగుతున్న బిడ్డను ఈ ప్రపంచానికి అక్రమ సంతానంగా పరిచయం చేయడం ఇష్టంలేక..."**

**ఆమె మాటలు పూర్తి కాకుండానే అన్నాడు దయాకర్.**

**"నాకు నీ మీద కోపంలేదు కమలా..."**

**"నిజమా..." ఆనందం ముప్పిరిగొన్న స్వరంతో  అంది.**

**"అవును....ముందు నీ మీద కోపం వచ్చింది. కానీ....తర్వాత నేను చేసింది తప్పని నా అంతరాత్మ ఘోషించింది. నేను నిన్ను పెళ్ళి చేసుకుంటానని  స్వామీజీతో చెప్పాను .**

**"మనం సన్యాసులం. ఐహిక సుఖాలమీద ఆసక్తి వద్దన్నారు. కానీ నువ్వు పోలీస్ స్టేషన్ లో కేసుపెట్టాక తనంతతానుగా ఈ పెళ్ళి జరిపించాడు. అదే నాకు అనుమానంగానూ, భయంగానూ వుంది."**

**"అంత భయపడవలసిన విషయం ..?" అమాయకంగా అడిగింది కమల.**

**"నీకు స్వామీజీ గూర్చి తెలియదు కమలా... ఈ ప్రపంచంలో....అంటూ అనుమానంగా ఆమె మంగళసూత్రం వైపు చూశాడు.**

**సరిగ్గా అప్పుడే ఆ గదిలో వున్న రెడ్ కలర్ ఫోను మోగింది. ఉల్లిక్కి పడ్డాడు "యముని మహిషపు లోహగంటల.."**

**తడబడుతున్న అడుగులతో ఫోన్ దగ్గరికి వెళ్ళి ఫోనెత్తాడు.**

**అటువైపు నుండి మాట్లాడుతున్నది ఎవరో  తెలిసేసరికి గొంతు తడారిపోయిఇంది. ముఖమంతా చమట పట్టింది.**

**"అలాగే...అలాగే సార్!" అంటూ ముఖానికి పట్టిన చెమట తుడుచుకున్నాడు.**

**"కమలా నేనిప్పుడే స్వామీజీ దగ్గరకు వెళ్ళొస్తాను" అంటూ వడివడిగా బయటకు వెళ్ళాడు.**

* * *

కమాన్ మిస్టర్ దయాకర్...సారీ ఫర్ ది ట్రబుల్. కొత్త పెళ్ళికొడుకును...అదీ శోభనం గదిలో వున్న నిన్ను డిస్టర్బ్ చేసాను కానీ తప్పదు. లోక కళ్యాణం కోసం...నీకు స్వర్గప్రాప్తి కలిగిస్తున్నానని చెప్పడం కోసం..."

"స్వామీజీ..."

"అవును...నా సంగతి నీకు తెలియదు. అదే ఇప్పుడే నువ్వా విషయాన్ని నీ భార్యతో చెబుతుండగా విన్నాను. చూశావా దయాకర్ - అందుకే నేను ఐహిక సుఖాలు వద్దన్నాను. నీ భార్య అనేసరికి నీలో ప్రేమ పొంగి, నా మీద భక్తి విశ్వాసాలు సన్నగిల్లాయి."

ఆ తర్వాత ఆ గదిలో హృదయవిదారకమైన చావుకేక,,చెడు పక్కన నిలబడి మంచిగా మారినందుకు దయాకర్ కు మరణశిక్ష విధించాడు స్వామీజీ

***

అందుకే మామూలుగా తెచ్చుకునే రివాల్వర్లు, చెయిన్లులాంటి హంగామా లేమి లేవు.

నిజానికి వాళ్ళు ప్రొఫెషనల్స్ తలుపు దగ్గర ఆగారు. లోపల నుండి గడియపెట్టి వుంది. కిటికీలోంచి  కమల కనిపిస్తోంది. ముఖం అటువైపు తిరిగి వుంది.

వీపు భాగం కనిపిస్తోంది.

మెల్లిగా కిటికీలోంచి చేయి లోపలి పెట్టాడో వ్యక్తి. రెండు క్షణాల్లో తలుపు గడియ వూడివచ్చింది.

తలుపు శబ్దం కాకుండా తెరిచి లోపలి అడుగుపెట్టారు నల్గురు. అప్పుడు కమల ఫైల్ బయటకు తీయబోయింది.

వాళ్ళు ఒక్కో అడుగు వేస్తున్నారు.

* * *

భీష్మాచార్యకు నిద్ర రావడంలేదు. అసహనంగా అటు ఇటు పచార్లు చేస్తున్నాడు.

చాలా చిన్నగా కనిపించే చాలా పెద్ద సమస్య కమల.

దేశం ఎన్నో ఆర్లు ఎన్నో విపత్కర పరిస్థితులను శత్రుదేశాల వాళ్ళ ఎదుర్కొన్నప్పుడు క్షణంలో వాటిని పరిష్కరించే మేధస్సు, తన శక్తి ఏమైంది?చిన్ని సమస్యను పరిష్కరించలేకపోతుంది.

అసహనంగా వున్నాడతను.

"ఏవండీ..."

తలతిప్పి భార్యవైపు చూసాడు.

"నువ్వింకా నిద్రపోలేదా వసుంధరా?"

"మీరు వారంరోజులుగా నిద్రపోవడంలేదు. రాత్రింబవళ్ళు ఆలోచిస్తున్నారు. నేను ఒక్కరోజు నిద్ర పోనంతమాత్రాన ఏమవుతుందండీ?"

"అదికాదు వసూ...కమల సమస్య నన్ను పిచ్చివాడిని చేస్తుంది. ఆ అమ్మాయికి మనం న్యాయం చేయలేమా! ఆ స్వామీజీ చూస్తుండగానే మనల్ని మోసం చేసాడు. మనలాంటివాళ్ళే ఆ మోసానికి బలయినప్పుడు ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఎంత ఘోరంగా వుంటుందో ఆలోచించు."

" ఆ స్వామీజీ ఈ ప్రపంచాన్నే నమ్మిస్తున్నాడు. మనమేపాటి? అయినా మీరు మొన్నటివరకూ దేశ సరిహద్దుల్లో ఉండి శత్రువులతో పోరాడి వచ్చారు. ఈ వయసులో మీరు విశ్రాంతి తీసుకోండి. లేనిపోని ఆలోచనల్లో..."

"వసూ...రిటైర్ మెంటు నా శరీరానికే తప్ప నాలోని దేశభక్తికి కాదు. ఈ దేశాన్ని తెల్లవాళ్ళు బాహాటంగా ఆక్రమించుకున్నారు కుట్రలతో, కుతంత్రాలతో కానీ స్వామీజీలాంటివాళ్ళు ఈ దేశాన్ని ముక్కలు ముక్కలుగా జేయాలని ప్రయత్నిస్తున్నారు చూస్తూ మనం సహించాలా ఇంతకంటే ఆత్మవంచన మరొటి వుంటుందా?"

"మీ కళ్ళముందే హత్యను ఆత్మహత్యగా నిరూపించాడు. ఏ స్వామీజీ ప్రతిష్టను మీరు దెబ్బతీసి అతను నిజరూపాల్ని ప్రజల కళ్ళ ముందుంచాలనుకున్నారో ఆ స్వామీజీయే తన ప్రతిష్టను మీ కళ్ళముందే పెంచుకున్నాడు.

ఎదురుగా వెళితే ఒక్క శత్రువునే మత్తు పెట్టవచ్చు. కానీ వెనగ్గా వెళితే వందమందిని చంపవచ్చు. స్వామీజీ చేసింది అదేనండీ"

"నువ్వెన్నయినా చెప్పు....ఆ స్వామీజీ నిజస్వరూపాన్ని ప్రజల ముందుంచేవరకూ నాకు మనశ్శాంతి వుండదు వసూ...." అంటూ కిటికీలో నుండి కమల యింటివేపు యధాలాపంగా చూసిన భీష్మాచార్య ఉలిక్కిపడ్డాడు.

కమల ఇంటిముందు జీపు ఆగి వుంది. అక్కడో అపరిచిత వ్యక్తి నిలబడి వున్నాడు.

భీష్మాచార్య మనసు కీడుని శంకించింది.

"వసూ...అటు చూడు కమల ఇంటిముందు జీపు....కమలకు ఏదో అపాయం జరగబోతోంది" అంటూనే గోడకి వేలాడదీసివున్న తుపాకి తీసుకుని బయలుదేరాడు.

* * *

ఫైల్ తీయబోయిన కమలకు ఏదో అనుమానం వచ్చింది. తన వెనకే ఏదో శబ్దం అవుతోంది.

తల వెనక్కి తిప్పింది.

వెనగ్గా నలుగురు దుండగులు.

"ఎ....ఎ...ఎవరు మీరు?" గొంతు తడారిపోయింది.

"ష్...అరవక....మేమెవరయితే నీకెందుగ్గానీ ముందా ఫైల్ ఎక్కడుందో ఇచ్చేసేయ్" చాలా నిర్లక్ష్యంగా అడిగాడో వ్యక్తి.

"ఏ ఫైల్?" ఏమీ తెలినట్టు అంది కమల.

"ఆ దయాకర్ చనిపోతూ నీకిచ్చిన ఫైల్ " మరొకతను ముందుకొస్తూ అన్నాడు.

"నాకే ఫైలూ ఇవ్వలేదు. మర్యాదగా మీరిక్కడినుండి వెళ్ళిపోండి. లేదా కేకవేసి అందర్నీ లేపుతాను" కాస్త ధైర్యం తెచ్చుకుని అంది కమల.

"నువ్వు కేకలేసే వరకూ బ్రతికుంటేకదా! ఇప్పుడే నీ పీక తెంపేస్తాను" అంటూ ఓ వ్యక్తి విసురుగా ముందుకొచ్చాడు.

ఈ గొడవతో బామ్మ నిద్రలేచింది.

"ఎవరూ...ఎవరది?" అంటూనే చాకులతో మనవరాలి ఎదురుగా నిల్చున్న ఆ దుండగులను చూసింది.

"ఓర్నాయనోయ్...నా మనవరాలిని చంపేస్తున్నారు బాబూ" అంతో గట్టిగా కేకలేసింది.

"ఏయ్ ముసల్దానా" అంటూ ఆ నలుగురూ కంగారుగా బామ్మ దగ్గరికి వచ్చారు.

వాళ్ళు ఇలా జరుగుతుందని వూహించలేదు.

"ఏయ్ అడుగు ముందుకేసారంటే పిట్టల్ని కాల్చి చంపినట్లు చంపుతాను." ఉరుములాంటి కంఠంతో హెచ్చరించాడు అక్కడికొచ్చిన భీష్మాచార్య.

ఆ నలుగురు ఖంగుతిన్నారు.

బయట కాపలాగా వున్న అనుచరుడు తల దించుకున్నాడు. భీష్మాచార్య చేతిలో తుపాకీ.

వాళ్ళు ఆ పరిస్థితిని ఊహించలేదు. ఏదో మామూలుగా బెదిరించి పని చేసుకు పోదామనుకున్నారు. ఏం చేయాలో తోచలేదు. అదీ క్షణం సేపే వాళ్ళు ఇలాంటి వాటిల్లో ప్రొఫెషనల్స్ మొండిగా ఏం చేసినా గొడవ అవుతుంది.వీధి వీదంతా నిద్ర లేస్తుంది. తమ చేతుల్లో వున్న ఈ కత్తులు వాళ్ళ బలం ముందు ఎందుకూ పనికిరావు. పైగా ఎదురుగా తుపాకీతో ఓ మనిషి.

నలుగురూ ఒకేసారి సైగ చేసుకున్నారు. అంతే...వేగంగా భీష్మాచార్యను నెట్టేసి బయటకు పరుగెత్తారు.

భీష్మాచార్య ఒక్కసారిగా పక్కకు తూలి పడిపోయాడు. భీష్మాచార్య లేచేలోగా వాళ్ళు జీపు స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

జీపు దుమ్ము లేపుకుంటూ ముందుకు కదిలింది.

* * *

"కమలా...ఇప్పుడు చెప్పు. వాళ్ళు నిన్నెందుకు చంపాలనుకుంటున్నారు."

"నాకేం తెలుసంకుల్..." అయోమయంగా అంది. ఆమె ఇంకా షాక్ లోనుండి కోలుకోలేదు.

"వాళ్ళు నిన్ను ఏదో ఫైల్ అడిగారుకదూ!" సూటిగా అన్నాడు భీష్మాచార్య.

తల దించుకుంది కమల.

"కమలా...నువ్వు ఆ దగ్గర ఏదో దాస్తున్నారు. నిజానికి గుప్పిట్లో ఎంతసేపు పట్టుకుని వుండగలవు. నీ చేయి కాలిపోతుంది తప్ప.

"అదికాదంకుల్"

"కాకపోతే మరేమిటి! నీ దగ్గర అంత రహస్యంగా వున్న ఆ ఫైలేమిటి!"

"అది...!"

"అది....అదేమిటి!"

"స్వామిజీ చీకటి చరిత్రకు సంభందించిన ఫైల్

ఒక్కక్షణం నిశ్శబ్దం ఆవహించిందా ప్రాతాన్ని.

"మరి ఈ విషయాన్ని నాతో ఎందుకు చెప్పలేదు"

"ఎలా చెప్పమంటాడు అంకుల్. నేను మోసపోయాను అనిచెబితే మీరు నా పెళ్ళి చేయించగలిగారు కానీ నా

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Satru+Samharam

* * *